క్లుప్తంగా

12 నుంచి కొవ్వలిలో దీవెనల పండగ

దెందులూరు: కొవ్వలి అంబేడ్కర్ కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు దీవెనల పండగ నిర్వహించనున్నట్టు పాస్టర్ విలియమ్స్ తెలిపారు. శనివారం కొవ్వలిలో ఆమె మాట్లాడుతూ బేతేలు సువార్త సహవాసం చర్చి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 12 నుంచి 17 వరకు నిర్వహించనున్న దీవెన పండుగలో మన్నా చర్చి ఫాస్టర్ ఎస్.జ్యోతిరాజుతో పాటు అనేక మంది ముఖ్య పాస్టర్లు పాల్గొని ప్రత్యేక వ్యాఖ్య సందేశం, ప్రార్థనలు చేస్తారన్నారు. దెందులూరు మండలంతో పాటు సమీప మండలాల్లో సువార్తీకులు దీవెనల పండుగలో పాల్గొని ఏసు క్రీస్తు ఆశీర్వాదాలు పొందాలని పాస్టర్ విలియమ్స్ కోరారు.

అచ్చమ్మ తల్లి ఆలయం వద్ద రోడ్డు నిర్మాణం



జీఎన్‌టీ రోడ్డు నుంచి అచ్చమ్మ తల్లి ఆలయానికి నిర్మించిన రోడ్డు

దెందులూరు: గాలాయగూడెంలోని అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయానికి గ్రామానికి చెందిన మణికంఠ కన్‌స్ట్రక్షన్ అధినేత, వైఎస్సార్ సీపీ నాయకులు ఘంటా కోటేశ్వరరావు, అచ్చమ్మ దంపతులు రూ. 30 లక్షలు వెచ్చించి జీఎన్‌టీ రోడ్డు నుంచి అర కిలోమీటరు మేర ఆలయానికి వచ్చే విధంగా రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. దాతలు రోడ్డు నిర్మాణం పూర్తి చేయడంపై భక్తులు, ఆలయ కమిటీ హర్షం వ్యక్తం చేశారు.

ఆటపాటలతో కూడిన బోధనతో జ్ఞాపక శక్తి వృద్ధి

పెదవేగి : ఆటపాటలతో కూడిన బోధనతో చిన్నారుల్లో జ్ఞాపక శక్తి వృద్ధి చెందుతుందని పెదవేగి సెక్టారు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సీహెచ్. పార్వతి అన్నారు. అంగన్‌వాడీ విద్య, ఆట పాటలతో విద్య కార్యక్రమంలో భాగంగా శనివారం రంగుల గుర్తింపు కార్యక్రమం నిర్వహించారు. ఆకు పచ్చని రంగు కలిగిన వివిధ రకాల వస్తువులు, దుస్తులు, ఆకులు వంటివాటిని ప్రదర్శించి పిల్లలకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఉషారాణి, తులసి, సహాయకురాలు మస్తాన్ బీ, పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఉంగుటూరు: నారాయణపురంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. భూదేవి శ్రీదేవి అమ్మవార్లు సమేత వేంకటేశ్వరస్వామిని పెళ్లి కుమారుడు,పెళ్లి కుమార్తెగా అలంకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆదివారం వైభవంగా కల్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షణలో కల్యాణోత్సవం నిర్వహిరు.

నేడు నారాయణపురంలో ఆసరా చెక్కుల పంపిణీ

ఉంగుటూరు: నేడు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు నారాయణపురం డిగ్రీ కళాశాల గ్రౌండ్సులో ఆసరా చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైకేపీ, ఏపీవో పద్మావతి తెలిపారు. నారాయణపురం, చేబ్రోలు, అప్పారావుపేట , రావులపర్రు, రాచూరు, సీతారామపురం, తల్లాపురం గ్రామాలకు చెందిన 459 డ్వాక్రా సంఘాలకు చెందిన 4,504 మహిళలకు రూ.4.64 కోట్ల రూపాయలు చెక్కులను స్థానిక ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు చేతుల మీదుగా పంపిణీ చేస్తామని పద్మావతి వివరించారు.

నేడు తోకలపల్లి సచివాలయం ప్రారంభం

నిడమర్రు: తోకలపల్లిలో రూ.47 లక్షలు నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఆదివారం మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పాల్గొంటారన్నారు. తోకలపల్లి సచివాలయ పరిధిలోని తోకలపల్లి, ఆముదాలపల్లి, బైనేపల్లి గ్రామాల వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గోవాలని సత్యకుమార్ కోరారు.

విద్యావిషయ కార్యక్రమాల నిర్వహణ పరిశీలన

భీమడోలు: ప్రభుత్వ పాఠశాల్లో అమలు చేస్తున్న విద్యా విషయక కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలించేందుకు మండలంలోని ప్రభుత్వ పాఠశాలను శనివారం పరిశీలన బృందాలు సందర్శించాయి. భీమడోలు, గుండుగొలను, పూళ్ల, కురెళ్లగూడెం, ఆగడాలలంక కాంప్లెక్స్ పరిధిలోని 53 ప్రాథమిక, ప్రాథమికోన్నత, జెడ్పీ ఉన్నత పాఠశాలల్లోని ఈ బృందాలు సందర్శించి ఉన్నతాధికారులు పొందుపర్చిన అంశాలను మూడు రోజుల పాటు క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు బి.శ్రీనివాసరావు, సునీత, భువనేశ్వరరావు, జాన్‌రంగనాయకులు, సత్యనారాయణతో పాటు సీఆర్‌పీలు ప్రాథమిక పాఠశాలలు, యూపీ, ఉన్నత పాఠశాలలను ఎంఈవోలు అయినపర్తి భాస్కరరావు, ఈ.శ్రీనివాసరావు పలు అంశాలు పరిశీలించారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు 'ఆసరా' దోహదం

- పండుగ వాతావరణంలో ఆగడాలలంక ఆసరా సంబరం
- డ్వాక్రా అక్కాచెల్లెమ్మలు సీఎం జగన్‌కు అండగా నిలవాలి
- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పిలుపు
- సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ జయమంగళ, కారుమూరి సునీల్‌కుమార్



ఆగడాలలంకలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వాసుబాబు, సునీల్‌కుమార్ యాదవ్, మహిళలు



ఆసరా సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, చిత్రంలో ఎమ్మెల్సీ వెంకటరమణ, కారుమూరి సునీల్ కుమార్

భీమడోలు: మహిళల ఆర్థిక స్వావలంబనతోనే సమాజాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. కొల్లేరు గ్రామం ఆగడాలలంకలో శనివారం సాయంత్రం నాల్గో విడత ఆసరా కార్యక్రమం సర్పంచ్ భలే రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఆగడాలలంక, చెట్టున్నపాడు, మల్లవరం గ్రామాలకు చెందిన డ్వాక్రా అక్కాచెల్లెమ్మలు, పార్టీ శ్రేణుల నడుమ ఆసరా సంబరం పండుగ వాతావరణంలో నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌తో కలిసి వాసుబాబు పాల్గొన్న సభకు విశేషంగా మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. తొలుత బాలికలు కోలాట నృత్య ప్రదర్శన, నవరత్న పథకాలపై వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. అనంతరం నిర్వహించిన సభలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి వాసుబాబు, సునీల్ యాదవ్, మహిళలు క్షీరాభిషేకం చేసారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ భీమడోలు మండలంలో నాలుగు విడతలుగా 1,449 డ్వాక్రా సంఘాలకు రూ.50కోట్ల వారి ఖాతాల్లోకి నేరుగా నగదును జమ చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆసరాకు ప్రభుత్వం రూ.26 వేల కోట్లు అక్కాచెల్లెమ్మల ఖాతాల్లోకి ప్రభుత్వం జమ చేసిందన్నారు.

ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అమలు చేస్తున్న పథకాలకు అధిక నిధులు ఖర్చు చేస్తూ పేదల కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారన్నారు. ఈ ప్రభుత్వంలోనే కొల్లేరు వాసిగా వడ్డెర కులానికి చెందిన తనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చారన్నారు. వైఎస్సార్ సీపీ ఏలూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి కుటుంబంలో వెలుగు నిండాలన్న లక్ష్యంతోనే సుపరిపాలను అందిస్తున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు అందించేందుకు 124 సార్లు బటన్ నొక్కారని, వచ్చే ఎన్నికల్లో మరిన్ని మంచి పథకాలు అమలు చేసేందుకు ప్రతి ఒక్కరూ రెండు సార్లు ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి ఓటు వేయాలని కోరారు. ఆగడాలలంక, చెట్టున్నపాడు, మల్లవరం గ్రామాలకు చెందిన 229 డ్వాక్రా సంఘాల మహిళలకు రూ.2.10 కోట్ల మెగా చెక్కును వారు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట రంగ, చెట్టున్నపాడు సర్పంచులు జల్లూరి వెంకటనరసమ్మ, ఎంపీటీసీ వనమాల సుజాత, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, మండల సాగు సలహా మండలి చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ భలే విష్ణు, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ భలే నాగలక్ష్మీ, జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ, జిల్లా నాయకులు వగ్వాల అచ్యుతరామారావు, ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణ, నాయకులు సైదు గోపాలకృష్ణ, ఆదినారాయణ, డీపీఎం అనిత, ఏపీఎం సురేష్‌కుమార్, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం కృషి



ఎంపీపీ రమ్యతో కలిసి ల్యాబొరేటరీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగిలోని పీహెచ్‌సీలో నిర్మించిన ల్యాబొరేటరీని పెదవేగి ఎంపీపీ తాతా రమ్యతో కలిసి ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య పరీక్షల నిర్వహణతో రోగ నిర్ధరణ సాధ్యపడుతుందని, మెరుగైన వైద్యం అందించడానికి అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో దెందులూరు జెడ్పీటీసీ సభ్యురాలు నిట్టా లీలా నవకాంతం, పెదవేగి పీహెచ్‌సీ డాక్టర్లు మాధవి, పూర్ణిమ, పెదవేగి సొసైటీ చైర్మన్‌పెనుమాక వెంకట సుబ్బారావు, వైఎస్సార్ సీపీ నాయకులు మెట్లపల్లి సూరిబాబు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి ముఖ్యమంత్రి జగన్



సత్యవోలులో ప్రజలకు అభివాదం చేస్తున్న అబ్బయ్యచౌదరి, చిత్రంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని పేదల కోసం నవరత్న పథకాలను ప్రవేశపెట్టినట్లు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తెలిపారు. పెదపాడు మండలంలోని సత్యవోలు, ఎస్ కొత్తపల్లి, కడిమికుంట, కొనికి గ్రామాల్లో శనివారం ప్రజా ఆశీర్వాద యాత్రను, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీతో కలిసి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ప్రారంభించారు. తొలుత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అబ్బయ్యచౌదరికి ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతులు అందించారు. అబ్బయ్యచౌదరని వీధుల్లో పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ సామాజిక న్యాయం చేతల్లో చూపిస్తున్న నాయకులు సీఎం జగన్ అని కొనియాడారు. రాష్ట్రంలో కుల, మత, వర్గ బేధం లేకుండా ప్రతీ ఇంటికీ పథకాలు అందిస్తున్నామని అన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధి వేగవంతమైందన్నారు. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో రూ.కోటి వ్యయంతో గ్రామ సచివాలయ భవనం, ఆర్‌బీకే భవనం, వెల్‌నెస్ సెంటర్, మిల్క్ సెంటర్లను నిర్మించినట్టు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని ప్రధాన రహదారులను అభివృద్ధి చేశామన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలకు విస్తృత సేవలు అందుతున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికలలో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి ఘన విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి, జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం, దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, పెదపాడు, గోగుంట సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, భావరాజు సత్యన్నారాయణ, గ్రామ సచివాలయాల మండల అధ్యక్షుడు అక్కినేని గోపి, విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, కడిమి గోవిందరావు, ముదుగురు సూర్యనారాయణ, మండల ఉపాధ్యక్షురాలు రెడ్డి స్వర్ణకుమారి, ఏపూరు సర్పంచ్ రామకృష్ణ, బెజవాడ శేఖర్, బత్తుల ఏసురాజు, వట్రపు కోటిరెడ్డి, సాధం కిశోర్ సర్పంచ్ చేపేని రంగారావు, సాధం కిశోర్, తమలాల శ్రీనివాసరావు గ్రామ నాయకులు వైకుంఠపు ధనంజయ్, సొంగల మహేశ్వరరావు, ఉప సర్పంచ్ పెంకి శ్రీనివాసరావు, గారపాటి భాస్క రరావు, గుణుపూరి మహేష్, సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నేడు ప్రజాఆశీర్వాదయాత్ర

పెదపాడు: మండలంలోని గుడిపాడు, ఖాజీగూడెం, నాయుడుగూడెం గ్రామాల్లో ప్రజా ఆశీర్వాద యాత్ర ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు పెదపాడు మండల కన్వీనర్ అప్పన ప్రసాద్ తెలిపారు. ఈ ప్రజా ఆశీర్వాద యాత్రలో దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ముఖ్య అతిథిగా పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెదపాడు మండలంలోని కార్యకర్తలు అభిమానులు నాయకులు విధిగా పాల్గొనాలని అప్పన ప్రసాద్ కోరారు.

ప్రజా దర్బార్‌కు విశేష ఆదరణ



కూచింపూడిలో చిన్నం జీవరత్నం కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే కొఠారు

పెదవేగి/దెందులూరు: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి చేపట్టిన ప్రజా దర్బార్‌కు విశేష ఆదరణ లభిస్తోంది. పెదవేగి మండలం కొండలరావుపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యేను కలిసేందుకు ప్రజలు తరలివచ్చారు. ఈ మేరకు వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల

- దెందులూరు మండలం రామారావుగూడెంకు చెందిన గ్రామ కమిటీ అధ్యక్షుడు పర్వతనేని వెంకట్రాజు, శ్రీరామవరం వైఎస్సార్ సీపీ నాయకులు ఆళ్ళ సత్యనారాయణ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు.

ఆపదలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కొఠారు

పెదవేగి : ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలిచిన ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి ప్రజలు నీరజనాలు పలుకున్నారు. పెదవేగి మండలంలోని పలు గ్రామాల్లో అనారోగ్య కారణంగా, ప్రమాదవశాత్తు మరణించిన వారి కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబాలను కలిసేందుకు ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి శనివారం పర్యటన చేశారు. కూచింపూడికి చెందిన రెడ్డి వీర్రాజు, చిన్నం జీవరత్నం ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పరామర్శించారు. అదే గ్రామంలో అనారోగ్యానికి గురైన దేవరపల్లి రమేష్, దేవరపల్లి మంగమ్మను పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందజేశారు. న్యాయంపల్లికి చెందిన దేవరపల్లి సత్యవతి ఇటీవల మరణించగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందూరు పంచాయతీ పరిధిలోని వెంగంపాలెంకు చెందిన చవటపల్లి రాటాలు, అమ్మాజీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కొప్పులవారిగూడెం గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు బలుసు రామదాసు తల్లి హైమావతి, ముసునూరి నాగేశ్వరరావు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సీఎం జగన్‌తోనే సామాజిక న్యాయం

ఏలూరు (టూటౌన్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే సామాజిక న్యాయం సాధ్యమైందని లిడ్‌క్యాప్ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ చింతలపూడి నాయకుడు సొంగా సందీప్ అన్నారు. శనివారం ఏలూరులో జరిగిన బాబూ జగ్జీవన్‌రామ్ కమిటీ సమావేశానికి హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మంత్రి వర్గంతోపాటు నామినేటెడ్ పదవుల్లోనూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పెద్దపీట వేస్తూ సామాజిక న్యాయం చేశారని చెప్పారు. గత ప్రభుత్వాలు అణగారిన వర్గాలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే వాడుకుని వదిలేశాయని విమర్శించారు. ఇందుకు భిన్నంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పేదలను హక్కున చేర్చుకుంటూ రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ.. వారి కుటుంబాలకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదిగేలా తోడ్పాటు అందిస్తోందని వివరించారు. ఇటీవల రాజ్యసభ టిక్కెట్ల కేటాయింపులోనూ ఇదే సామాజిక న్యాయం పాటిస్తూ బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబు అధికారంలో ఉండగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఏనాడూ న్యాయం చేసిన దాఖలాలు లేవన్నారు. ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలనుకుంటారా అంటూ.. ఎస్సీల మనోభావాలను దెబ్బ తీసిన చరిత్ర చంద్రబాబుదని గుర్తుచేశారు. పేద, బడుగు, బలహీన వర్గాలను హక్కున చేర్చుకునే జగన్‌ను వచ్చే ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రిని చేయాలని, అభ్యర్థులు అందర్ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఏలూరు, నరసాపురం ఎంపీ అభ్యర్థులుగా బీసీ వర్గానికి ఇచ్చి మరోసారి సీఎం జగన్ సామాజిక న్యాయాన్ని రుజువు చేశారని సందీప్ కొనియాడారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత



కోడూరుపాడులో చెరువు, రేవులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ భవాని, చిత్రంలో ఎమ్మెల్యే వాసుబాబు

భీమడోలు: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. కోడూరుపాడులో జెడ్పీ నిధులు రూ.7లక్షలతో ఆధునికీకరించిన చెరువు, రేవులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సర్పంచ్ మానుకొండ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వాసుబాబు మాట్లాడుతూ 20 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని కోడూరుపాడులో సుమారు రూ.కోటి నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. సర్పంచ్ మానుకొండ నాగేశ్వరరావు, పాలకవర్గం, నాయకులు ప్రజలకు సేవ చేయాలన్న తపనతో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేయించడం అభినందనీయమన్నారు. అభివృద్ధిని చూసి ప్రజలంతా జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలన్నారు. సర్పంచ్ మానుకొండ నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో చెరువు అభివృద్ధికి రూ.7లక్షలు, జల్‌జీవన్ మిషన్‌లో రూ.20 లక్షలతో పైపులైన్ల నిర్మాణం, రూ.30 లక్షలతో సిమెంట్ రోడ్లు, డంపింగ్ యార్డు నిర్మాణానికి రూ.3 లక్షలు, జగనన్న కాలనీలో రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ కల్పనకు రూ.10 లక్షలు, పూళ్ల నుంచి కోడూరుపాడు వరకు వీధి దీపాలు ఏర్పాటు వంటి ఎన్నో అపరిష్కృత సమస్యలను పరిష్కరించామన్నారు. గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ, పూళ్ల, దుద్దేపూడి సర్పంచులు నీలం శ్రీనివాసరావు, దాయం సుజాత, ఎంపీటీసీ సభ్యుడు పొల్నాటి శ్రీను, మండల కన్వీనర్ రావిపాటి సత్య శ్రీనివాస్, మండల సాగు సలహా మండలి చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ, ఏఎంసీ వైస్ చైర్మన్ పులిచర్ల వెంకటకృష్ణారావు, నాయకులు సిద్దాబత్తుల పరమేశ్వరరావు, నెక్కలపూడి సత్యనారాయణ, దాసరి దశకుమార్, ఎండా రవి, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

మహిళలకు వైద్య పరీక్షలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక ఏలూరు సన్‌రైజ్ లయన్స్ క్లబ్, ఏలూరు స్మార్ట్ ప్రొఫెషనల్స్ లయన్స్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం స్థానిక జింగిల్‌బెల్స్ పాఠశాలలో గైనకాలజీకి సంబంధించిన ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గైనకాలజీ నిపుణురాలు ఎండీ షాజియా సుల్తానా 150 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు ఇచ్చారు. లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో మందులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎన్‌వీ సురేష్ కుమార్, వి.మల్లికార్జునరావు, వి.కృష్ణమోహన్, వి.సురేష్, ప్రిన్సిపాల్ కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

రంజాన్‌లోపు అంజుమన్ ఎన్నికలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): వచ్చే రంజాన్‌లోపు నగరంలోని అంజుమన్ ముహాఫిజుల్ ఇస్లాం సంస్థ నూతన పాలకవర్గ ఎన్నికలు నిర్వహించాలని ఆ సంస్థ సర్వసభ్య సమావేశం తీర్మానించింది. శనివారం స్థానిక అంజుమన్ హాల్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో పలు అంశాలను చర్చించారు. కార్యవర్గంలోని కొందరు సభ్యులు కావాలని కోర్టులకెళ్లి అంజుమన్ సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగిస్తున్నారని, దీంతో కార్యవర్గం ప్రణాళిక ప్రకారం కార్యకలాపాలు నిర్వహించలేకపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణకు ఎండీ ఇబ్రహీం, ఎండీ ముజాహిద్, షేక్ జమా, ఎండీ ఇలియాస్, ఎండీ మున్వర్‌లతో కమిటీని ఏర్పాటుచేశారు. ఎన్నికల విధి విధానాలను రూపొందించేలా నిర్ణయం తీసుకున్నారు. అంజుమన్ సంస్థలో ఇప్పటి వరకు 1,600 మంది సభ్యులుగా ఉండగా, ఇటీవల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టగా కొత్తగా 1,345 మంది సభ్యత్వాలు పొందారు. వీరందరికీ వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగం, పోటీ చేసే అవకాశాలపై సాంకేతికంగా ఉండే సాధ్యాసాధ్యాలపై సబ్ కమిటీ నిర్ణయం తీసుకునేలా తీర్మానం చేశారు. అంజుమన్ కార్యవర్గంలో ఉన్న 35 స్థానాలను కొత్తగా సభ్యత్వాలు పెరిగిన మేరకు కమిటీ స్థానాలను పెంచడం, పెరిగిన సభ్యత్వాల నిష్పత్తి ప్రకారం వార్డులను పునర్విభజించడం వంటి చర్యలు సబ్ కమిటీకి తీసుకునే విధంగా తీర్మానం చేశారు. సమావేశంలో అంజుమన్ సంస్థ ప్రతినిధులు ఎండీ సులేమాన్, అమీర్ జానీ, వాహదుల్లా షరీఫ్, రాజా అహ్మద్, ఎండీ ఎక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గృహం ప్రారంభోత్సవం



శ్రీరామవరంలో జగనన్న ఇళ్లు ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ కామిరెడ్డి నాని తదితరులు

దెందులూరు: నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో శ్రీరామవరంలో బోడవరపు ఏసుబాబు, రంగమ్మ నిర్మించిన నూతన గృహాన్ని శనివారం వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు, సర్పంచ్ కామిరెడ్డి నాని ప్రారంభోత్సవం చేశారు. ఇంటి యజమానులకు నూతన వస్త్రాలను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అక్కినేని శ్రీనివాసరావు, వార్డు మెంబర్లు తదితరులున్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందజేత

ఏలూరు (టూటౌన్): మానవత ఏలూరు యూనిట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలోని ఆర్‌బీఎస్‌కే సెంటర్‌లో హెచ్‌ఐవీ బాధిత చిన్నారులకు పౌష్టికాహారం అందజేశారు. శనివారం మానవత జిల్లా విద్యానిధి చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు, పఠాన్ హుస్సేన్ ఖాన్, అందె ముసలయ్య, షేక్ షబ్బీర్‌ఉన్నీసా, అట్లూరి సుచరితల సౌజన్యంతో 30 మందికి పౌష్టికాహారం అందించారు.

మాజీ ప్రధాని పీవీకి భారతరత్నపై హర్షం

భీమడోలు: భారత మాజీ ప్రధాని, బహుభాషా కోవిదుడు, గొప్ప రాజనీతిజ్ఞుడు దివంగత పీవీ నరసింహారావుకు భారతరత్న పురస్కారం ప్రకటించడంపై జిల్లా గాయత్రి బ్రాహ్మణ సేవా సమాఖ్య సభ్యులు శనివారం హర్షం వ్యక్తం చేశారు.దివంగత పీవీ నరసింహారావు దేశానికి చేసిన సేవలకు గుర్తింపుగా ప్రధాని నరేంద్రమోదీ దేశ అత్యుత్తమ పురస్కారాన్ని అందించడం చాలా సంతోషదాయకమని జిల్లా ప్రతినిధి కాళీబొట్ల పార్వతీశ్వర ప్రసాద్ శర్మ తదితరులు తెలిపారు.

16న బంద్‌ను విజయవంతం చేయాలి

ఏలూరు (టూటౌన్): కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ఈ నెల 16న నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఏలూరు నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం ప్రదర్శన చేశారు. స్థానిక వైఎంహెచ్ఎ సెంటర్ నుంచి మెయిన్ బజార్, చందన బ్రదర్స్, బిర్లా భవన్ సెంటర్ మీదుగా ఎస్ఎస్ మార్కెట్ వరకు ప్రదర్శన కొనసాగింది. అనంతరం నిర్వహించిన సభలో ఐఎఫ్‌టీయూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ రైతాంగ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని ఆరోపించారు. మతతత్వ విధానాలతో దేశ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ ప్రజల సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఇఫ్టూ నాయకులు ఎం.అప్పారావు, గడసాల రాంబాబు, దూళ్ల వీరినాయుడు, సందకం అప్పారావు, రంగాల నూకరాజు, కోరాడ అప్పారావు, మామిడి శ్రీనివాసరావు, పీడీఎస్‌యు నగర అధ్యక్షుడు ఎం.క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక అభివృద్ధి విశ్వవ్యాప్తం కావాలి

దెందులూరు: ఆధ్యాత్మికాభివృద్ధి, విశ్వవ్యాప్తంగా కావాలని పీసీడబ్ల్యూఎం సుమిత్ర మసీ అన్నారు. శుక్రవారం గృహసమితి ర్యాలీ, సమావేశాలకు సుమిత్ర మసీ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రార్థనలు చేశారు. ప్రతి తల్లి చిన్ననాటి నుంచి ఆధ్యాత్మిక చింతన, క్రమశిక్షణ, సత్ప్రవర్తన లక్ష్యంగా విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. సాల్వేషన్ ఆర్మీ మేజర్ కే.మేరి కుమారి, మేజర్ కే.సుశీల, మేజర్ డీ. అరుణ, సువర్ణభాయి, మేరికుమారి, గృహసమితి సభ్యులు ఉన్నారు.